క్లుప్తంగా

జాతీయ జెండాలతో ర్యాలీ



చోడవరంలో సైనికులకు మద్దతుగా ర్యాలీ చేస్తున్న ప్రజలు, ఎమ్మెల్యే రాజు

చోడవరం: భారత సైన్యానికి మద్దతుగా నిలుస్తూ చోడవరంలో అన్నివర్గాల ప్రజలు మెయిన్‌రోడ్డుపై శనివారం జాతీయజెండాలు పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించే క్రమంలో భారత సైన్యం చేస్తున్న ఎటువంటి యుద్ధానికైనా ప్రజల మద్దతు పూర్తిగా ఉంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు అన్నారు.

వైఎస్సార్‌సీపీ కార్యకర్త మృతి

నర్సీపట్నం : నర్సీపట్నం మున్సిపాలిటీ వైసీపీలో క్రియాశీలక కార్యకర్తగా వ్యవహరిస్తున్న శశి శనివారం మృతి చెందాడు. అనారోగ్యం బారిన పడడంతో రెండు రోజుల క్రితం కుటుంబ సభ్యులు విశాఖలోని ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. వైద్యం పొందుతూ మృతి చెందారు. శశి అకాల మరణాన్ని పార్టీ శ్రేణులు, జీర్ణించుకోలేకపోతున్నారు.

మొక్కల పెంపకం అందరి బాధ్యత

కె.కోటపాడు : మొక్కలను ప్రతి ఒక్కరూ నాటి పెంచడాన్ని బాధ్యతగా గుర్తించాలని వారాడ సర్పంచ్ గొర్రుపోటు సౌజన్య అన్నారు. స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం హీట్ ది బీట్ కార్యక్రమాన్ని జరిపారు. ఉపాధి కూలీలతో కలిసి గ్రామంలో మొక్కలను నాటారు. పంచాయతీ కార్యదర్శి బి.సరోజిని మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా ఉన్న దృష్ట్యా మంచినీటిని ఎక్కువగా తీసుకోవాల కోరారు.

దేవరాపల్లి వైస్ ఎంపీపీ అభ్యర్థిగా సింహాచలంనాయుడు

ప్రకటించిన మాజీ డిప్యూటీ సీఎం బూడి

దేవరాపల్లి : మండల పరిషత్ వైస్ ఎంపీపీ అభ్యర్థిగా వైఎస్సార్‌సీపీ తరుపున మామిడిపల్లి ఎంపీటీసీ సభ్యుడు పంచాడ సింహాచలంనాయుడును ఎంపిక చేసినట్లు మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు స్పష్టం చేశారు. ఈ మేరకు తారువలో మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు నేతృత్వంలో వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీ సభ్యులంతా శనివారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఎంపీటీసీ సభ్యులంతా ఏకగ్రీవంగా పంచాడ సింహాచలంనాయుడును వైస్ ఎంపీపీ అభ్యర్థిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ సీఎం బూడి మాట్లాడుతూ 19న జరిగే వైస్ ఎంపీపీ ఎన్నిక ప్రక్రియలో ఎంపీటీసీ సభ్యులంతా పాల్గొని సింహాచలంనాయుడుకు మద్దతు పలికి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ అభ్యర్థిగా ఎంపికైన పంచాడ సింహాచలంనాయుడును పలువురు అభినందించారు. కాగా గతంలో వైస్ ఎంపీపీ-1 పనిచేసిన చింతల బుల్లిలక్ష్మి ఇటీవల జరిగిన మండల పరిషత్ అధ్యక్ష ఉప ఎన్నికల్లో ఎంపీపీగా గెలుపొందడంతో వైస్ ఎంపీపీ పదవి ఖాళీ ఏర్పడింది. దీంతో వైస్ ఎంపీపీ పదవికి ఈ నెల 19 ఎన్నిక నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నేపథ్యంలోనే మండల పరిషత్‌లో వైఎస్సార్‌సీపీకి పూర్తి మెజార్టీ ఉండడంతో వైఎస్సార్‌సీపీ తరపున పంచాడ సింహాచలంనాయుడు వైస్ ఎంపీపీగా గెలుపు అనివార్యం కానుంది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి, జెడ్పీటీసీ కర్రి సత్యం, వైస్ ఎంపీపీ-2 ఉగ్గాకుల గంగాభవానీ, కోఆప్షన్ మెంబర్ దండే జాన్ విక్టర్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బూరె బాబురావు, యువజన విభాగం అధ్యక్షుడు కర్రి సూరినాయుడు, మండల బిసి సెల్ అధ్యక్షుడు కిల్లాన శ్రీనువాస్ యాదవ్, ఎంపీటీసీ సభ్యులు, పలువురు సర్పంచ్‌లు పాల్గొన్నారు.



ఎంపీటీసీలతో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



ఎన్నికల అధికారికి వైఎస్సార్‌సీపీ అభ్యర్థికి సంబంధించి బీ ఫారం అందజేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీలు

వైఎస్సార్‌సీపీ విప్ జారీ

దేవరాపల్లి మండల పరిషత్ వైస్ ఎంపీపీ ఎన్నికకు సంభందించి వైఎస్సార్‌సీపీ విప్ జారీ చేసింది. ఈ మేరకు వైస్ ఎంపీపీ-1 ఈ నెల 19న ఎన్నిక నిర్వహించనున్న నేపథ్యంలో తమ పార్టీ ఎంపీటీసీలకు వైఎస్సార్‌సీపీ తరపున ఆ పార్టీ మండల అధ్యక్షుడు బూరె బాబు రావు విప్ జారీ చేశారు. వైఎస్సార్‌సీపీ తరుపున వైస్ ఎంపీపీ అభ్యర్థి మామిడిపల్లి ఎంపీటీసీ సభ్యుడు పంచాడ సింహాచలంనాయుడును ప్రతిపాదిస్తూ వైఎస్సార్‌సీపీ తరుపున బీ ఫారం పత్రాన్ని మండల అధ్యక్షుడు బూరె బాబూరావు, ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి, జెడ్పీటీసీ కర్రి సత్యం శనివారం ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి ఎస్.మంజులవాణికి శనివారం అందజేశారు.

లేటరైట్ అనుమతులు రద్దు చేయాలి

నాతవరం : లేటరైట్ తవ్వకాల వల్ల గిరిజనులకు అన్ని విధాలుగా నష్టం జరుగుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు పేర్కొన్నారు. సుందరకోట పంచాయతీ శివారు బమిడికలొద్దు ప్రాంతంలో లేటరైట్ తవ్వకాలు జరిపి లారీలపై తరలిస్తున్న రోడ్డు మార్గాన్ని శనివారం సీపీఐ బృందం సందర్శించారు. కాకినాడ జిల్లా రవతలపూడి మండలం తూళ్లూరు గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన లేటరైట్ మట్టిని నిల్వ చేసే యార్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఒక ప్రకటన విడుదల చేశారు. లేటరైట్ తవ్వకాలను సీపీఐ పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. లేటరైట్ ఇతర మైనింగ్ తవ్వకాల కారణంగా చుట్టుపక్కల గిరిజన గ్రామాలు పూర్తిగా నాశనమౌవుతాయన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి లేటరైట్ అనుమతులు రద్దు చేసి తవ్వకాలు నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఈ ప్రాంత గిరిజనులతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా మాజీ కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ, జిల్లా నాయుకులు గురుబాబు, క్రాంతి, నాతవరం మండలం సీపీఐ కార్యదర్శి చిన్నయ్యనాయుడు, అప్పారావు, సత్తిబాబు పాల్గొన్నారు.

మైనింగ్ మాఫియాకు అధికారులు దాసోహం

నర్సీపట్నం : లేటరైట్ తవ్వకాల్లో అడుగడుగునా అక్రమాలు జరుగుతున్నాయని, మైనింగ్ మాఫియాకు అధికారులు దాసోహమయ్యారని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.వెంకన్న అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ నాతవరం మండలం, సరుగుడు ప్రాంతంలో లేటరైట్ తవ్వకాల్లో అడుగడుగునా అవినీతి చోటు చేసుకుందన్నారు. విచ్చలవిడిగా లేటరైట్ తవ్వకాలపై మైనింగ్ అధికారుల పర్యవేక్షణ కొరవడిందన్నారు. బమిడికలొద్ది గ్రామంలోని జర్తా లక్ష్మణ్‌రావు పేరున ఉన్న 121 హెక్టార్లలో అనేక అక్రమాలు జరుగుతున్నా అధికారులు కన్నెత్తి చూడలేదన్నారు. లేటరైట్ రవాణా వాహనాల్లో తప్పనిసరిగా జీపీఎస్ పరికరాలు అమర్చాల్సి ఉందన్నారు. సుస్థిర అభివృద్ధి చట్టం(2016) ప్రకారం గనిలో వేంబ్రిడ్జి ఉండాలన్నారు. ఎంఎండీఆర్ చట్టం 1957 సెక్షన్ 21(4) చట్టబద్ధమైన పర్మిట్ లేకుండా మినరల్స్ రవాణా చేయడం నిషేధమన్నారు. లేటరైట్ అక్రమ తవ్వకాలకు సహకరిస్తున్న అధికారులపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఉపాధి నిధులతో సమృద్ధిగా పనులు



పొట్టిపాలెంలో కంపోస్టు గుంతను ప్రారంభిస్తున్న మండల ప్రత్యేకాధికారి నాగశిరీష

నాతవరం : ఉపాధి హామీ పథకంలో ఉపాధితో పాటు అనేక అభివృద్ధి పనులు చేసుకోవచ్చునని మండల ప్రత్యేకాధికారి నాగశిరీష అన్నారు. మండలంలో శనివారం స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా మర్రిపాలెం పంచాయతీ శివారు పొట్టిపాలెం గిరిజన గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. ఉపాధి హామీ పథకంలో చేపట్టిన కంపోస్టు గుంతలను ప్రారంభించారు. పచ్చదనం పర్యవరణంలో భాగంగా మొక్కలు నాటారు. ఉపాధి హామీ పథకంలో ఈ గ్రామంలో రైతులు కూలీలు చేస్తున్న కంపోస్టు గుంతలను స్వయంగా పరిశీలించి కూలీలతో మాట్లాడారు. పొట్టిపాలెం గ్రామంలో రైతులకు కూలీలకు ఉపయోగపడే పనులకు గ్రామసభలో తీర్మానం చేసి అమలు చేసే బాధ్యత తీసుకోవాలని ఏపీవోకు సూచించారు. టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు వెంకటరమణ, ఏపీవో దాసరి కొండాజీ, తాండవ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కె.సత్యనారాయణ, డి.యర్రవరం సర్పంచ్ సత్యవతి, వెర్రిగెడ్డ రిజర్వాయరు కమిటి చైర్మన్ స్వామినాయుడు, మర్రిపాలెం పెద్ద చెరువు నీటి సంఘం చైర్మన్ సత్యనారాయణ పాల్గొన్నారు.

చౌడువాడలో 'బీట్ ది హీట్' కార్యక్రమం



పక్షులకు ఆహార సరఫరా పరికరాన్ని ప్రారంభించిన డ్వామా పీడీ పూర్ణిమాదేవి

కె.కోటపాడు : స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం బీట్ ది హీట్ ప్రోగ్రాం నిర్వహించారు. చౌడువాడ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సచివాలయం వద్ద వైద్య శిబిరం నిర్వహించారు. పీహెచ్‌సీ ఆవరణలో కమ్యూనిటీ సోప్ పిట్‌కు శంకుస్థాపన చేశారు. పక్షులు నీరు తాగడానికి, ఆహారం అందించడానికి ప్రత్యేకంగా తయారు చేసిన పరికరాన్ని డ్వామా పీడీ పూర్ణిమాదేవి ప్రారంభించారు. గ్రామంలో 20 మందికి పక్షులకు నీళ్లు పెట్టడానికి మట్టి పాత్రలు పంపిణీ చేశారు. గ్రామ పరిశుద్య సిబ్బందిని సత్కరించి బియ్యంతో పాటు కిరాణా సామాగ్రిని అందజేశారు. సర్పంచ్ చలివేంద్రం ప్రారంభించి మజ్జిగను ఉచితంగా అందజేశారు. ఎంపీపీ సూర్యనారాయణ,ఎంపీడీవో సాంబశివరావు, తహసీల్దార్ రమేష్‌బాబు, డిప్యూటీ ఎంపీడీవో రమణి, సర్పంచ్ ఎరువునాయడు, ఎంపీటీసీ అప్పలరాజు, పంచాయతీకార్యదర్శి సురేష్‌బాబు, గుమస్తా అప్పారావు పాల్గొన్నారు.

ఆటో ఢీకొని మహిళకు తీవ్ర గాయాలు



మంగను 108 వాహనంలో తరలిస్తున్న సిబ్బంది

దేవరాపల్లి: దేవరాపల్లి-కొత్తవలస రోడ్డులో నల్లబిల్లి క్వారీ సమీపంలో శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. దేవరాపల్లి మండలం ముషిడిపల్లి పంచాయతీ శివారు రావాడపాలేనికి చెందిన రావాడ మంగ పశువులను తోలుకుంటూ వెళ్తుండగా వెనుక నుంచి వచ్చిన ఆటో ఆమెను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆమె రెండు కాళ్లు విరిగిపోయాయి. వెంటనే స్థానికులు 108 వాహనానికి సమాచారం అందించారు. తీవ్రంగా గాయపడిన రావాడ మంగను 108 వాహనంలో కె.కోటపాడు ఆస్పత్రికి తరలించారు.

వృద్ధురాలి ఒంటిపై బంగారం లాక్కెళ్లిన ఆగంతకులు

నర్సీపట్నం : నర్సీపట్నం మున్సిపాలిటీ శారదానగర్‌లో ఒంటరిగా నివాసం ఉంటున్న వృద్ధురాలి ఒంటిపై ఉన్న పది తులాల బంగారాన్ని ఆగంతకులు లాక్కుపోయారు. ఎల్ఐసీ కార్యాలయం వెనక భాగంలో వెంకటలక్ష్మి అనే వృద్ధురాలు ఒంటరిగా నివసిస్తోంది. పిల్లలు ఉద్యోగ రీత్యా వేరే ప్రాంతంలో ఉంటున్నారు. ఈ నెల 16వ తేదీ రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించి నిద్రిస్తున్న వృద్ధురాలు మెడలోని తాడు, చేతికి ఉన్న బంగారు గాజులు మొత్తం పది తులాల బంగారు ఆభరణాలను ఆగంతకులు పట్టుకుపోయారు. ఉదయం లేచి వృద్ధురాలు లబోదిబోమనడంతో పోలీసులకు సమాచారం అందించారు. వృద్ధురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ గోవిందరావు తెలిపారు.

పెద్దేరు కాలువ వద్ద తప్పిన ప్రమాదం



సిమెంట్ రోడ్డు అంచు దిగిన కారు

బుచ్చెయ్యపేట : మేజర్ పంచాయతీ వడ్డాదిలో ప్రమాదం తప్పింది. శనివారం వడ్డాది ఎస్సీ కాలనీ నుంచి పెద్దేరు నది సిమెంట్ రోడ్డు మీదగా జంక్షన్‌కు వస్తున్న కారు అదుపు తప్పింది. శివాలయం, సచివాలయానికి వెళ్లే దారి మళ్లింపులో కారు వెనక చక్రం సిమెంటు రోడ్డు అంచు దిగి పెద్దేరు కాలువలోకి ఒరిగింది. ఏ మాత్రం కారు అదుపు తప్పిన పెద్దేరు కస్పా కాలువలోకి కారు పడిపోయి ప్రమాదం జరిగేది. స్థానికులు కారును లేపి సిమెంట్ రోడ్డుపై పెట్టడంతో ప్రమాదం తప్పింది. ఇరుకు రోడ్డులో కార్లు ఇతర వాహనాలు రాకుండా పంచాయతీ అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

6780 ఎకరాల్లో పీఎండీఎస్ విధానం



పొలాలు పరిశీలిస్తున్న మోహన్‌రావు

చీడికాడ : ప్రతి రైతు తమ పొలంలో కొంతమేరైనా ప్రకృతి సాగువైపు మళ్లితే పురుగు మందులు, రసాయన ఎరువుల వినియోగం తగ్గుతుందని జిల్లా వ్యవసాయాధికారి బి.మోహన్ రావు అన్నారు. శనివారం ఆయన మండలంలోని చెట్టుపల్లి, చీడికాడ, పెదగోగాడలలో పీఎండీఎస్ వేసిన రైతు పొలాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది 6780 ఎకరాల్లో ఈ తొలకరిలో పీఎండీఎస్ విధానాన్ని అనగా ఒకే పొలంలో 30 రకాల విత్తనాలు చల్లి ఎరువుగా వినియోగించడం ద్వారా భూమి సారావంతమై ఆరోగ్యంగా ఉంటుదన్నారు. కార్యక్రమంలో ఏఓ కృష్ణవేణి పాల్గొన్నారు.

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం



మాడుగుల బస్టాండ్‌లో చలివేంద్రం ప్రారంభిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు

మాడుగుల : స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్‌లో పంచాయతీ వారు ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ కళావతి, మాజీ సర్పంచ్ సూర్యారావు, ఉపసర్పంచ్ వరహాలు, మార్కెట్ కమిటీ చైర్మన్ అప్పలరాజు ఎంపీడీవో అప్పారావు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి భజన పోటీలు

మాడుగుల రూరల్ : కేజేపురం జంక్షన్‌లో కల్యాణ వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాల సందర్భంగా ఈనెల 31న పెళ్లిరాట కార్యక్రమం నిర్వహిస్తారు. వచ్చే నెల 5న పుట్ట మట్టితో పూజలు, 6న కల్యాణోత్సవం, జిల్లా స్థాయి భజన పోటీలు నిర్వహిస్తారు. విజేతలకు నగదు బహుమతులు అందజేస్తారు.

ఉపాధి పనుల్లో నాణ్యత పాటించాలి

రోలుగుంట : పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించి ప్రభుత్వం ఇస్తున్న పూర్తి కూలి పొందాలని ఉపాధి కూలీలకు మండల ప్రత్యేకాధికారి మనోహర్ సూచించారు. మండలంలో ఎన్ఆర్జీఎస్ ద్వారా పలు గ్రామాల్లో జరుగుతన్న ఉపాధి పనులను ఆయన ఎంపీడీవో వి.ఎస్.నాగేశ్వరరావుతో కలిసి సందర్శించారు.

'రైతులందరికీ అన్నదాత సుఖీభవ'

నర్సీపట్నం: అర్హత కలిగిన రైతులందరికీ ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఏడాదికి రూ.20 వేలు పెట్టుబడి సహాయం కింద అందజేస్తుందని నర్సీపట్నం వ్యవసాయశాఖ ఏడీఏ శ్రీదేవి తెలిపారు. వెబ్‌ల్యాండ్ ఆర్ఓఎఫ్ఆర్‌లో ఉన్న రైతుల వివరాలను రైతు సేవ కేంద్రాల్లో అందుబాటులో ఉంచామన్నారు. వెరిఫికేషన్ ప్రక్రియ జరుగుతుందన్నారు. రైతులు తమ భూమి ఉన్న గ్రామంలో రైతు సేవ కేంద్రాన్ని సంప్రదించి వీలైనంత తొందరగా వెరిఫికేషన్ చేయించుకోవాలన్నారు.

ప్రకృతి సేద్యంపై దృష్టి సారించండి

మాకవరపాలెం : ప్రకృతి సేద్యంపై రైతులు దృష్టి సారించాలని, ఈ విధానాన్ని ప్రభుత్వం ఎంతో ప్రోత్సహిస్తోందని మండల ప్రత్యేక అధికారి రామ్మోహన్‌రావు సూచించారు. గిడుతూరులో శనివారం రైతులతో వ్యవసాయ, ప్రకృతి సేద్య అధికారులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం రైతులతో ర్యాలీ నిర్వహించి, నవ ధాన్య విత్తనాలను పంపిణీ చేశారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి



దేవరాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్‌లో చెత్త ఊడ్చుతున్న మండల ప్రత్యేక అధికారి మంజులవాణి, ఎంపీడీవో సువర్ణరాజు



గిడుతూరులో మొక్కలు నాటుతున్న ఎంపీపీ సర్వేశ్వరరావు, అధికారులు

దేవరాపల్లి : ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని మండల ప్రత్యేక అధికారి ఎస్.మంజులవాణి సూచించారు. దేవరాపల్లిలో స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రతపై శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. నాలుగు రోడ్ల కూడలిలో మానహారంగా ఏర్పడి, ప్రతిజ్ఞ చేశారు. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మండల ప్రత్యేక అధికారి ఎస్.మంజులవాణి, ఎంపీడీవో సువర్ణరాజు చీపర్లతో చెత్త ఊడ్చారు. ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ప్రయాణికులు, ఆర్టీసీ సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందశారు. సచివాలయం-1 వద్ద జరిగిన సమావేశంలో వేసవి ఎండ తీవ్రత నేపథ్యంలో వడ దెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కల్పించారు. బోయిలకింతాడలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు, సర్పంచ్ బాబురావు ఆధ్వర్యంలో సచివాలయ పరిసరాలను పరిశుభ్రం చేశారు.

మాకవరపాలెం: గ్రామాల అభివృద్ధికి ప్రజల సహకారం అవసరమని ఎంపీపీ రుత్తల సర్వేశ్వరరావు అన్నారు. మండలంలోని గిడుతూరులో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులు స్థానికులకు అవగాహన కల్పించారు. అనంతరం వీధుల్లో చెత్తను తొలగించడంతోపాటు ర్యాలీ నిర్వహించారు.

నర్సీపట్నం : మున్సిపాలిటీలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్, ఆర్డీవో వి.వి.రమణ, కౌన్సిలర్లు సిహెచ్.పద్మావతి, కమిషనర్ జంపా సురేంద్ర, జిల్లా అదనపు వైద్యాధికారి జ్యోతి, మెప్మా, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు. వీరంతా ర్యాలీ నిర్వహించి చెత్తను రోడ్లపై వేయకుండా పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలని నినాదాలు చేశారు. కౌన్సిలర్ పద్మావతి అందరిచే ప్రతిజ్ఞ చేయించారు.

బుచ్చెయ్యపేట : గ్రామాలన్నీ పరిశుభ్రంగా ఉండేలా పంచాయతీ సిబ్బంది కృషి చేయాలని మండల ప్రత్యేకాధికారి గోపాల్,ఎంపీడీవో విజయలక్ష్మి తెలిపారు. శనివారం గ్రీవెన్స్‌లో భాగంగా దిబ్బిడిలో పర్యటించారు. అంగన్‌వాడీ కేంద్రం, సచివాయాలం, సంపద కేంద్రం, నీటి తొట్టిలను, గ్రామ వార్డులను తనిఖీ చేశారు. పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండడమే కాక అపరిశుభ్ర వాతావరణం వల్ల కలిగే అనర్థాల గురించి ప్రజలకు వివరించారు. ఎండాకాలం అవడంతో ముఖ్య కూడళ్లో చలి వేంద్రాలు, నీటి తొట్టిలో పశువులకు నీళ్లు ఉండేలా చూడాలన్నారు.

ఎమ్మార్సీ భవనం వద్ద పారిశుధ్య చర్యలు

రోలుగుంట : మండలంలో గ్రామాల్లో శనివారం స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలో గల విద్యాశాఖ మండల వనురుల కేంద్రం వద్ద ఎంఈవోలు జాను ప్రసాద్, జాగ్గారావు సిబ్బందితో కలిసి భవన్ చుట్టూ చెత్తను, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. ఆవరణలో గల పిచ్చి మొక్కలు తొలగించి కార్యాలయాన్ని సుందరంగా తయారు చేశారు. సీఆర్పీలు సతీష్, చిరంజీవి పాల్గొన్నారు.

200 పీఎండీఎస్ కిట్‌ల తయారీ



తయారు చేసిన కిట్స్‌తో ప్రకృతి సిబ్బంది

చీడికాద : రైతులకు అందించేందుకు 200 పీఎండీఎస్ కిట్‌లను తయారు చేసినట్టు బైలపూడి సర్పంచ్ గంగతల్లి తెలిపారు. శనివారం వారు సచివాలయంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో కూడి 30 రకాల విత్తనాలతో పీఎండీఎస్ కిట్‌లు తయారు చేశారు. ఈ తొలకరిలో వీటిని ఖరీఫ్ సాగుకు ముందు పొలాల్లో చల్లి పచ్చి రొట్ట ఎరువుగా వినియోగించనున్నట్టు తెలిపారు.

పలు చోట్ల భారీ వర్షం

గొలుగొండ : మండలంలో జోగుంపేట, గొలుగొండ, చిన్నయ్యపాలెం, కొత్తమల్లంపేట, అమ్మపేట తదితర గ్రామాల్లో శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. గంట పాటు భారీగా గాలులతో పాటు వర్షం కురవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఈ వర్షం వల్ల వేసవి పంటలకు ఎంతో మేలు జరుగుతుందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎండ వేడిమి నుంచి ప్రజలకు ఉపశమనం లభించింది.

'ఆధార్'ం లేని.. అన్నదాత..!

- భూముల ఆధార్‌లింక్‌లో సిబ్బంది తప్పిదాలు
- అన్నదాత సుఖీభవకు నమోదుకాని 200 మంది రైతుల పేర్లు
- సరిచేయాలని రాజాం రైతుల మొర

బుచ్చెయ్యపేట : సాగు చేస్తున్న మా భూముల ఖాతా నంబర్లకు ఆధార్ నంబర్లు లింక్ చేసి ఆదుకోవాలంటూ రాజాం గ్రామ రైతులు కోరుతున్నారు. ఇటీవల భూముల రీ సర్వేలో భాగంగా పలువురు రైతుల భూముల ఖాతా నంబర్లకు ఆధార్ నంబర్లను రెవెన్యూ సిబ్బంది తప్పుగా నమోదు చేశారు. ప్రభుత్వం అందించనున్న అన్నదాత సుఖీభవ పథకానికి ఆధార్ లింక్ ఉన్న బ్యాంకు అకౌంటుకు నగదు జమ కానుంది. రీ సర్వేలో సుమారు 200 మంది రైతుల ఖాతాలకు అధికారులు రైతుల ఆధార్ నెంబర్ వేయకుండా నాలుగు తొమ్మిదిలు (9999) నమోదు చేశారు. రైతు భరోసా కేంద్రాలకు వెళ్లి అన్నదాత సుఖీభవ పథకానికి పేర్లు నమోదు చేసికుంటున్న పలువురు రైతుల ఖాతాలకు ఆధార్ నంబర్లు లేకపోవడంతో వీరంతా ఆందోళన చెందుతున్నారు. తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి భూమి ఖాతా నంబర్‌కు ఆధార్ నెంబర్ అనుసంధానం చేసుకోవాలని అక్కడ ఉన్న వ్యవసాయశాఖ సిబ్బంది తెలపడంతో రాజాం రైతులు అవస్థలు పడుతున్నారు. శనివారం వందలాది మంది రైతులు మండల ప్రత్యేకాధికారి గోపాల్, తహసీల్దార్ లక్ష్మిని కలిసి న్యాయం చేయాలని వినతి పత్రం అందించారు. దీనిపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసికెళ్లి న్యాయం చేస్తామని ప్రత్యేకాధికారి, తహసీల్దార్ రైతులకు సూచించారు. మా ఖాతా నంబర్‌కు ఆధార్ లింక్ అవకపోతే ప్రభుత్వం అందించే రూ, 20 వేల అన్నదాత సుఖీభవ డబ్బులు రావన్నారు. ఈ నెలాఖరు వరకే రైతు భరోసా కేంద్రంలో పేర్లు నమోదుకు గడువు ఉండడంతో వెంటనే అధికారులు న్యాయం జరిగేలా చూడాలని రైతులు అధికారులను వేడుకున్నారు.



రాజాంలో అన్నదాత సుఖీభవ పథకానికి పేర్ల నమోదు కోసం వచ్చిన రైతులు

ఆధార్ లింక్ లేదంటున్నారు..



మా గ్రామంలో సర్వే నంబర్ 233లో 75 సెంట్లు భూమి ఉంది. గతంలో రైతు భరోసా నగదు వచ్చింది. ఇపుడు రైతు భరోసా కేంద్రానికి వెళ్లి అన్నదాత సుఖీభవ పథకానికి పేర్లు నమోదుకు వెళ్లాను. నీ భూమి ఖాతా నంబర్‌కు ఆధార్ నెంబర్ లింక్ అవలేదని అక్కడ ఉన్న వ్యవసాయశాఖ సిబ్బంది తెలపడంతో ఏం చేయాలో తెలియడం లేదు. అధికారులు న్యాయం చేయాలి.

– ఎందపల్లి శ్రీనివాస్, రాజాం రైతు

అధికారులు న్యాయం చేయాలి



నాలాంటి నిరు పేద రైతుకు ప్రభుత్వం అందించే ప్రాత్సహక నగదుతో వ్యవసాయ పెట్టుబడులు పెట్టుకుంటాను. నాకు 90 సెంట్లు భూమి ఉండడంతో గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో నాకు రైతు భరోసా అందించారు. ఇపుడు మరలా దరఖాస్తు చేసుకోమంటే నీ భూమికి ఆధార్ నంబర్ లింక్ అవలేదంటున్నారు. ఇలా అయితే నాకు అన్నదాత సుఖీభవ పథకం వస్తుందో రాదో అని ఆందోళనగా ఉంది. నాకు అధికారులు న్యాయం చేయాలి.

– బల్లెంకుల నూకరాజు, రాజాం రైతు

ఉత్తమ రైతులకు సత్కారం



ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ఉత్తమ రైతులను సత్కరిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

చోడవరం : ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల రైతులకు మంచి పంట దిగుబడి వస్తుందని అవగాహన కల్పిస్తూ చాకిపల్లి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ పోతల జానకీప్రసాద్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. తొలకరి వర్షాలకు ముందే ప్రకృతి వ్యవసాయం విధానంలో భూమిని సంరక్షిస్తే ఏడాదంతా పంటకు మేలు చేస్తుందని ఎన్ఎఫ్ఏ నాగమణి సూచించారు. నవధాన్యాలు సాగుచేయడం వల్ల పశువులకు మంచిన పోషకాహారం కూడా లభిస్తుందన్నారు. ప్రకృతి వ్యవసాయంతో నేల గుల్లబారి వానపాములు అభివృద్ధి చెందుతాయని, నేలలో నీటి నిలువ సామర్థ్యం పెరుగుతుందన్నారు. మిశ్రమ పంటలు వేయడం వల్ల రైతులకు అదనపు ఆదాయం వస్తుందన్నారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం చేస్తూ మంచి పంటలు పండిస్తున్న ఉత్తమ రైతులు యలమంచిలి వెంకట్రావు, పోలేపల్లి శ్రీనువాసరావు సత్కరించారు. కార్యక్రమంలో కె.శ్రీనివాసరావు, చిన్న, నాయుడుబాబు పాల్గొన్నారు.

నర్సీపట్నం ఎడ్యుకేషన్ స్పెషల్

- Advt Feature

ఎడ్యుకేషన్ హబ్‌గా నర్సీపట్నం

ఫలితాల్లో సత్తా చాటుతున్న ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలు

నర్సీపట్నం : జిల్లాలో రూరల్ ప్రాంతమైన నర్సీపట్నం ఎడ్యుకేషన్ హబ్‌గా పేరుగాంచింది. ఇంటర్మీడియేట్ విద్యతో పాటు ఉన్నత విద్య అందుబాటులోకి వచ్చింది. ప్రభుత్వ కళాశాలలతో పాటు ప్రైవేటు కళాశాలలు పదుల సంఖ్యలో వెలిసాయి. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ వారి భవిష్యత్తుకు ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు బాటలు వేస్తున్నాయి. ఈ ఏడాది ఇంటర్ పరీక్ష ఫలితాల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. సాధించిన మంచి మార్కులతో ఆయా కళాశాలలకు ఆదరణ పెరిగింది. విద్యార్థుల తల్లిదండ్రులు సైతం తమ పిల్లలను ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో చేర్పించేందుకు ఆసక్తి చూపుతున్నారు.

డిగ్రీతో ఉద్యోగం..రిషితోనే సాధ్యం

రిషి డిగ్రీ కళాశాల స్థాపించి సుమారు 18 ఏళ్ల నుండి ఇంటర్, డిగ్రీలో ప్రతి ఏటా మంచి ఫలితాలు సాధిస్తుంది. ఇంటర్‌తో పాటు ఎంసెట్, నీట్.ఐఐటి మొదలగు కోర్స్‌ల్లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ప్రతి ఏటా క్యాంప్స్ ఇంటర్వ్యూలు నిర్వహించి వందలాది మంది విద్యార్థులకు ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగాలు ఇప్పిస్తున్నారు. ఈ కళాశాల నుంచి ఇద్దరు పూర్వ విద్యార్థులు ఎస్ఐలుగా కొలువులు సాధించారు. పీజీ సెట్‌లో కూడా కళాశాల విద్యార్థులు మంచి ర్యాంక్‌లు సాధించారు. 2007 నుంచి చదువుకున్న విద్యార్థుల్లో చాలా మంది ప్రభుత్వ ఉద్యోగులుగా స్థిరపడ్డారు. డిగ్రీతో పాటు కాంపిటేటివ్ టెస్ట్‌లకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని కరస్పాండెంట్ కోనా సతీష్ తెలిపారు.

టాపర్స్‌కు కేరాఫ్ శ్రీ ప్రగతి

కళాశాల ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు ప్రతి ఏటా టౌన్ టాపర్స్‌ను అందిస్తూ కళాశాల మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఇంటర్‌తో పాటు ఐఐటీ, నీట్, ఎంసెట్ కోచింగ్ ఇస్తున్నారు. ఈ ఏడాది జేఈ మెయిన్స్‌లో ఐదుగురు విద్యార్థులు అర్హత సాధించారు. గత ఏడాది నీట్, జేఈ మెయిన్స్‌లో ఇద్దరు విద్యార్థులు అర్హత సాధించారు. తొమ్మిదేళ్లుగా ఈ కాలేజీలో చదువుకున్న విద్యార్థులు సుమారు 50 సాఫ్ట్‌వేర్ ఎంప్లాయిస్‌గా, 20 మంది ఫిజియోథెరపిస్టులుగా రాణించారు. ఎంసెట్‌లో గత ఏడాది 5 వేలలోపు ర్యాంకులు నలుగురు, పదివేల లోపు ర్యాంక్‌లు సాధించినవారు ఏడుగురు ఉన్నారు. కాలేజీలో ప్రత్యేకంగా ఏసీ క్యాంప్స్ ఏర్పాటు చేసి విద్యకు పెద్దపీట వేస్తున్నామని కరస్పాండెంట్ సత్తిబాబు, ప్రిన్సిపాల్ బాబ్జి తెలిపారు.



రిషి కాలేజీ క్యాంపస్ ఇంటర్వ్యూలో ఎంపికైన అభ్యర్థులకు నియామకపత్రాలను అందిస్తున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు

విజయకేతనం ఎగురవేస్తున్న శ్రీ రవితేజ

ఇంటర్ ఫలితాల్లో శ్రీరవితేజ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేస్తున్నారు. సుమారుగా 20 ఏళ్లుగా నర్సీపట్నంలో ప్రతి ఏటా ఇంటర్‌లో టౌన్ టాపర్స్ అందిస్తుంది. ఎంసెట్‌లో మంచి ర్యాంకులు సాధించి ఎంతో మంది విద్యార్థులు ప్రయోజకులు అయ్యారు. గత ఏడాది నుండి ఐఐటీ, నీట్, జేఈఈ మెయిన్స్‌లో ఎంతో అనుభవం కలిగిన అధ్యాపకులతో ప్రత్యేకమైన శిక్షణ ఇప్పిస్తున్నారు. కార్పొరేట్ కళాశాలలకు దీటుగా తక్కువ ఫీజుతో నర్సీపట్నంలో ఉత్తమ విద్యను గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అందిస్తున్నామని కరస్పాండెంట్ ఒ.మోహనాంద తెలియజేశారు.

టాపర్లకు పెట్టింది పేరు శ్రీవిద్య

నర్సీపట్నంలో 2003లో స్థాపించిన శ్రీవిద్య కళాశాలలో చదువుకున్న విద్యార్థులు ఎంతో మంది ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగాలు సాధించారు. ప్రతి ఏటా ఇంటర్, డిగ్రీలో టౌన్ టాపర్స్‌ను అందిస్తూ 90 శాతంపైగా ఉత్తీర్ణత సాధిస్తూ విజయకేతనం ఎగురవేస్తుంది. 2025–26 నుంచి కార్పొరేట్ సంస్థల్లో బోధిస్తున్న ఉత్తమమైన అధ్యాపకులను తీసుకొచ్చి వారితో జేఈఈ మెయిన్స్, నీట్, ఎంసెట్‌లో ప్రత్యేక శిక్షణ ఇచ్చేందుకు ఈ ఏడాది నుంచి శ్రీకారం చుట్టామని కరస్పాండెంట్ జి.సత్యవేణి, డైరెక్టర్ బోంం దొరబాబు తెలిపారు.

శ్రీవిద్యాంజలికి సాటి లేరు

పదో తరగతి ఫలితాల్లో శ్రీవిద్యాంజలి ఇంగ్లిష్ మీడియం స్కూల్ ప్రభంజనం సృష్టిస్తుంది. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యా బోధన చేస్తున్నారు. గత పదేళ్లుగా ప్రతి ఏటా స్టేట్ టాపర్స్‌ను అందిస్తుంది. ఈ విద్యా సంవత్సరం నుంచి ఎల్‌కేజీ టూ 5వ తరగతి వరకు ప్రత్యేక తీన్‌పార్క్, సీబీఎస్ఈ సిలబస్, నవోదయ, సైనిక్ స్కూల్ కోచింగ్ ఇస్తున్నామని కరస్పాండెంట్ అక్షజ్ తెలిపారు. గత 22 ఏళ్లుగా ఉత్తమ ఫలితాలే సాధనగా విద్యార్థులకు విద్యా బోధన చేస్తున్నామని కరస్పాండెంట్ వివరించారు. క్వాలిటీ విద్యను అందించడంలో రాజీపడే ప్రసక్తి లేదన్నారు. విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతి కార్యక్రమాల్లో ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తున్నామని ఆయన తెలిపారు.

ఉత్తమ ఫలితాల సాధనే శ్రీసాయి విద్యాసంస్థలు

ఉత్తమ ఫలితాల సాధనే లక్ష్యంగా శ్రీసాయి విద్యా సంస్థల వారి డా..రాజేంద్రప్రసాద్ జూనియర్ కళాశాల పని చేస్తుంది. ఇంటర్ ఎంపీసీ, బైపీసీలో స్టేట్ టాపర్స్‌గా నిలుస్తూ విద్యారంగంలో ముద్ర వేసుకుంది. గత 15 ఏళ్లుగా ఈ కళాశాల నుండి చదువుకుని బయటకు వెళ్లిన విద్యార్థులు ప్రభుత్వం, ప్రైవేటు రంగాల్లో ఉన్నత కొలువులు సాధించారు. గత ఏడాది పాండిచ్చేరి యూనివర్శిటీలో ఆర్. రాము అనే విద్యార్థి టాప్ ర్యాంకు సాధించాడు. ఎంసెట్ 2023లో పది వేల లోపు ర్యాంకులు నలుగురు విద్యార్థులు సాధించారు. విద్యార్థులకు ప్రత్యేక శిక్షణతో పాటు వ్యక్తిగత శ్రద్ధ వహిస్తూ వారి భవిష్యత్‌కు బంగారు బాటలు వేస్తున్నామని కరస్పాండెంట్ నాగరాజు, డైరెక్టర్ గోపాలరావు తెలిపారు.